# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు NAMASTE TELANGANA

గురువారం THURSDAY 15.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 51 ‖ వెల (Price) రూ.6.50 | స్వాతంత్ర్య దినోత్సవం

గురువారం, సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-42. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: దశమి ఉదయం 10-27 వరకు, తదుపరి ఏకాదశి. నక్షత్రం: జ్యేష్ఠ పగలు 12-53 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: పగలు 1-55 నుంచి పగలు 3-30 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-13 నుంచి ఉదయం 11-04 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-17 నుంచి సాయంత్రం 4-08 వరకు. అమృతకాలం: లేదు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు రాష్ట్రపతి మెడల్

ఈసారి తెలంగాణకు మాత్రమే పీఎంజీ అవార్డు

వివిధ విభాగాల్లో రాష్ట్రానికి మొత్తం 29 పతకాలు › 3

నిపుణ — పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# అవమానించబోయి.. అభాసుపాలై


- మాజీ సీఎం కేసీఆర్‌కు ప్రొటోకాల్ పాటించని సర్కారు
- స్వాతంత్ర్య వేడుకల్లో ప్రతిపక్షనేతకు దక్కని ప్రాధాన్యం
- క్యాబినెట్ హోదా ఉన్నా ఎమ్మెల్యేల వరసలో పేరు ముద్రణ
- విమర్శలు రావడంతో దిగొచ్చిన రేవంత్ ప్రభుత్వం
- విశిష్ట అతిథిగా పేర్కొంటూ మరో ఆహ్వాన పత్రిక ముద్రణ



తొలి ఆహ్వాన పత్రికలో గౌరవ అతిథుల జాబితాలో ఎమ్మెల్యేల పేర్లతో పాటు కేసీఆర్ పేరు ముద్రణ. విమర్శల తర్వాత కేసీఆర్‌ను విశిష్ట అతిథిగా పేర్కొంటూ మార్చిన ఇన్విటేషన్

హైదరాబాద్, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ): ప్రతిపక్ష నేతలకు 'ప్రొటోకాల్'పై ప్రభుత్వం మరోసారి తన వైఖరిని బయటపెట్టుకున్నది. మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను అవమానించాలని ప్రయత్నించింది. అయితే, విమర్శలు రావడంతో దిద్దుబాటు చర్యలు చేపట్టింది. స్వాతంత్ర్య దినోత్సవంలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రంలో గురువారం జరిగే వేడుకలకు సంబంధించి ప్రభుత్వం › 2వ పేజీలో

# ప్రతిగడపకూ స్వాతంత్ర్య ఫలాలు చేరాలి



**గాంధీజీ స్ఫూర్తితో తెలంగాణ సాకారం: కేసీఆర్**

**రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**

హైదరాబాద్, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ): ఎందరో మహనీయుల పోరాటాలు, మరెందరో బలిదానాల ఫలితంగా సాధించుకున్న దేశ స్వాతంత్ర్య ఫలాలు చివరి గడపకూ చేరిననాడే సంపూర్ణ సార్థకత చేకూరుతుందని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ అభిప్రాయపడ్డారు. దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. మహాత్మాగాంధీ › 2వ పేజీలో

## పొరుగు రాష్ట్రాలతో కాదు..

# ప్రపంచంతోనే మా పోటీ

పదేండ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మారుస్తా

ప్రపంచ అవసరాలు తీర్చే నాలుగో ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్

కాగ్నిజెంట్ నూతన ప్రాంగణ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్



హైదరాబాద్, ఆగస్టు 14 (నమస్తే తెలంగాణ): ఒక వైపు దేశ ఆర్థిక వ్యవస్థ మూడు ట్రిలియన్ డాలర్లకు చేరుకొనేందుకు అష్టకష్టాలు పడుతూ ఉంటే.. వచ్చే పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ.84 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా మారుస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. అదే తన విజన్ అని అన్నారు. పద్నాలుగురోజుల విదేశీ పర్యటన నుంచి తిరిగివచ్చిన సీఎం.. ఇకపై తమ పోటీ పొరుగు రాష్ట్రాలతో కాదని ప్రపంచంతోనేనని ప్రకటించారు. కోకాపేటలో కాగ్నిజెంట్ నూతన ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి › 10వ పేజీలో

# కళ్లెం వేస్తున్న పెద్దలెవరు?

**నాగన్‌పల్లి-అనాజిపూర్ ఎపిసోడ్‌లో అధికారుల ఉదాసీనత**

**పీవోటీ కింద సేకరిస్తామంటూ రెవెన్యూ శాఖ కాలయాపన**

**ఇందిరాసాగర్ పరిరక్షణపైనా దృష్టిసారించని హైడ్రా**

**తెరపైకి నాగన్‌పల్లి అసైన్డ్ భూముల నకిలీ పట్టాల బాగోతం**



ఇందిరాసాగర్ చెరువు వద్ద ముమ్మరంగా సాగుతున్న పనులు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14: రంగారెడ్డి జిల్లా 'అసైన్డ్ భూముల్లో వెంచర్' వ్యవహారంలో అధికార యంత్రాంగం నిర్లిప్తత ప్రదర్శిస్తున్నదా? దీనికి 'ఔను' అనే సమాధానమే వినిపిస్తున్నది. పీవోటీ కింద భూములు స్వాధీనం చేసుకుంటామంటూ రెవిన్యూ శాఖ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటే, అవుటర్ రింగ్‌రోడ్డు వరకు ఉన్న నీటి వనరు పరిరక్షణలో దూకుడు ప్రదర్శిస్తున్న హైడ్రా మాత్రం ఇందిరాసాగర్ వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో అధికార యంత్రాంగం దూకుడుకు ఎవరైనా కళ్లెం వేస్తున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కాగా నాగన్‌పల్లి అసైన్డ్ భూములకు సంబంధించి తాజాగా మరో కీలక మలుపు చోటుచేసుకున్నది. ప్రభుత్వపరంగా జరిగిన పట్టాల పంపిణీ కాకుండా గతంలో పెద్ద ఎత్తున నకిలీ పట్టాలు కూడా పంపిణీ చేసినట్టు తెలుస్తున్నది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం-అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల సరిహద్దులోని భూముల వ్యవహారం తెరపైకి వచ్చి వారం దాటుతున్నా, అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడంతో దీని వెనక ప్రభుత్వంలోని కొందరు పెద్దల అండదండలు ఉన్నాయనే ప్రచారం జరుగుతున్నది. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజిపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 261, 260-281 వరకు 586 ఎకరాల › 2వ పేజీలో

# రైతన్నకు మళ్లీ మొండిచెయ్యే!

## రుణమాఫీలో కాంగ్రెస్ మార్క్ మాయాజాలం

- బీఆర్‌ఎస్ లక్ష మాఫీకి 36.68 లక్షల మంది అర్హులు
- కాంగ్రెస్ 2 లక్షల మాఫీకి 23.75 లక్షల మందేనట!
- బీఆర్‌ఎస్ హయాం కన్నా 13 లక్షలు తగ్గిన అర్హులు
- రుణమాఫీ పరిమితి పెంచితే అర్హుల సంఖ్య పెరగాలి
- నాడు లక్ష మాఫీకే రూ.19,440 కోట్లు అంచనా
- నేడు రూ.18,224 కోట్లతోనే రేవంత్ సర్కార్ సరి!



హైదరాబాద్, ఆగస్టు 14(నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీలో కాంగ్రెస్ మార్క్ మాయాజాలం స్పష్టంగా కనిపిస్తున్నది. నిజానికి రైతులకు మాఫీ చేసే రుణ మొత్తం పెరిగితే అర్హుల సంఖ్య కూడా పెరగాలి. కానీ, కాంగ్రెస్ మార్క్ రుణమాఫీలో అర్హుల సంఖ్య భారీగా తగ్గుతున్నది. బీఆర్‌ఎస్ హయాంలో చేసిన రుణమాఫీకి అర్హులైన రైతులతో పోల్చితే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీకి అర్హులైన రైతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. బీఆర్‌ఎస్ సర్కారు 2018లో రూ.లక్ష వరకు రుణమాఫీకి 36.68 లక్షల మంది రైతులను అర్హులుగా తేల్చింది. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు రూ.2 లక్షల వరకు రుణమాఫీకి మూడు విడతల్లో కలిపి సుమారు 23.75 లక్షల మంది రైతులకు మాత్రమే వర్తింపజేస్తున్నది. బీఆర్‌ఎస్ హయాం కంటే కాంగ్రెస్ ఏలుబడిలో రుణమాఫీ పొందే రైతుల › 10వ పేజీలో

## బస్సులో ఎల్లిపాయ పొట్టు తీయడం తప్పా?



ఫ్రీబస్‌లో కూరగాయలు అమ్ముకున్నా తప్పులేదు

స్త్రీనిధి సర్వసభ్య సమావేశంలో సీతక్క

› 10